www.andhrajyothy.com

తిరుపతి సిటీ

ఆంధ్రజ్యోతి

పేజీలు: 14 + 16

సంపుటి: 55 సంచిక: 230

వెల: రూ.5.00

శనివారం
6-12-2014

d | Mahaboobnagar | Vijayawada | Visakhapatnam | Anantapur | Karimnagar | Tanuku | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole |



ఆంధ్రజ్యోతి

తిరుపతి జోన్

12 | 6-12-2014 | శనివారం

తూర్పు కనుమలను రక్షించుకోవాలి

రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ వేణుగోపాలరెడ్డి

ఎస్వీయూ క్యాంపస్: తూర్పు కనుమలను పరిరక్షించుకోవాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య వేణుగోపాలరెడ్డి పిలుపునిచ్చారు. రెండ్రోజులుగా ఎస్వీయూ బోటనీ విభాగం నిర్వహిస్తున్న జాతీయ సదస్సు శుక్రవారంతో ముగిసింది. తూర్పు కనుమల పరిరక్షణ అంశంపై జరిగిన ఈ సదస్సు ముగింపు సభలో వేణుగోపాలరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణాన్ని పట్టించుకోక పోవడంతో అనేకరకాల ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయన్నారు. ఈ పరిస్థితి మారేలా విద్యావంతులు సమాజాన్ని చైతన్యం చేయాలన్నారు. చెట్లను మానవ అవసరాలకు వినియోగించడం మంచిదే అన్నారు. అయినా పర్యావరణ పరిరక్షణకు ఇబ్బంది కల్గించేలా చెట్లు నరకడం, ధ్వంసం చేయడం సరికాదన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఎస్వీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మేడసాని దేవరాజులు మాట్లాడుతూ.. సదస్సు నిర్వాహణకు కృషి చేసిన వారందరినీ అభినందించారు. అనంతరం సదస్సులో పరిశోధనా వ్యాసాలు సమర్పించిన వారికి ప్రసంశాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ కూన ఎల్లమ్మ, బోటనీ విభాగాధిపతి ఆచార్య సావిత్రమ్మ, అధ్యాపకులు డాక్టర్ మాదవశెట్టి తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీగా బయల్దేరుతున్న విద్యార్థులు, అధికారులు

ఆకట్టుకున్న ర్యాలీ: పర్యావరణ పరిరక్షణలో భాగంగా శుక్రవారం తిరుపతిలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ క్యాడెట్లు, పర్యావరణ ప్రేమికులు, ఎస్వీయూ విద్యార్థులు ఈ ర్యాలీలో పాల్గొని పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గోవిందరాజస్వామి ఆలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ఎస్వీయూనివర్సిటీ పరిపాలనా భవనం దాకా సాగింది. ఈ కార్యక్రమంలో గ్రేస్ సంస్థ చైర్మన్ దిలీప్‌రెడ్డి, అధ్యక్షురాలు కెలీలా లక్ష్మారెడ్డి, పర్యావరణ వేత్త పురుషోత్తంరెడ్డి, ఎస్వీయూ బోటనీ విభాగాధిపతి ప్రొఫెసర్ సావిత్రమ్మ, అధ్యాపకుడు డాక్టర్ మాదవశెట్టి, తదితరులు పాల్గొన్నారు.